27.06.2020

## సామంతం

[1]సకల లోకేశ్వరులు సరుసఁ జేకొనువాఁడు
అకలంకముగఁ బుష్పయాగంబు ॥పల్లవి॥

వివిధ పుష్పములతో వేదఘోషములతో
అవల దిరువాముడియు నంగనలయాటలో
కవివందినుతులతో కమ్మఁబూజలతోడ
నవధరించెఁ బుష్పయాగంబు ॥సక॥

కప్పురపుటారతుల ఘనచందనముతోడ
తెప్పలధూపముల తిరువందికాపుతో
వొప్పుగఁ బణ్యారములు వొగిఁ బెక్కువగలతో
అప్పఁ డందెఁ బుష్పయాగంబు ॥సక॥

తగుచ(ఛ?)త్రచామరాలతాంబూలములతోడ
పగటుతో నీరీతి పదిపూజ లందుకొని
జిగిమీరెఁ జూడరే శ్రీవేంకటేశ్వరుని—
అగణితంబగు పుష్పయాగంబు ॥సక॥ 208